

నవభూమి
హైదరాబాద్
12 జనవరి,2025 ఆదివారం | పేజీలు:10
www.epaper.navabhoomi.in


### చారిత్రాత్మకమైన తెలంగాణ హైకోర్టు తీర్పు

# 67 ఏళ్ల భూ వివాదానికి తెర

- శంషిగూడ సర్వే నెంబర్ 57లోని సుమారు 25 వేల కోట్ల విలువ చేసే 110 ఎకరాల భూములు ప్రభుత్వ పరం
- సీఎస్ 7 భూముల తుది తీర్పు తో పిటిషనర్ల ఆశలు గల్లంతు
- మక్తా భూములు ప్రభుత్వ సొత్తు డివిజన్ బెంచ్ ధర్మాసనం సంచలన న్యాయ తీర్పు
- సీఎస్ 7 భూములపై హైకోర్టు తీర్పుతో ప్రకంపనాలు
- ప్రైవేట్ వాదనల నిరాకరణతో ప్రభుత్వం విజయం
- సీఎస్ 7 భూములపై ప్రభుత్వానికే హక్కులు

10



భూమి శ్రీనివాసరెడ్డి
**కూకట్‌పల్లి-నవభూమి ప్రతినిధి**

దశాబ్దాలుగా వివాదాస్పదంగా నిలిచిన సీఎస్ 7 భూముల చరిత్ర కీలకమైన మలుపు తీసుకుంది. చారిత్రాత్మకమైన హైకోర్టు ధర్మాసనం తీర్పు తో 67 ఏళ్ల భూ వివాదానికి తెర పడినట్లయింది. దీంతో వేలకోట్ల రూపాయల విలువగల భూములు ప్రభుత్వ పరం కానున్నాయి. మక్తా భూములు ప్రభుత్వ సొత్తు అంటూ తాజాగా జస్టిస్ అలోక్ ఆరాధే జస్టిస్ యన్. వి శ్రవణ్ కుమార్ డివిజన్ బెంచ్ ధర్మాసనం సంచలన న్యాయ తీర్పును వెలువరించింది. సీఎస్ 7 భూముల తుది తీర్పు తో పిటిషనర్ల ఆశలు గల్లంతయ్యాయి. అస్మాన్ జాహి పైగాకు కోర్టు షాక్ ఇచ్చింది. ప్రైవేటు వాదనలను నిరాకరించి ప్రభుత్వం విజయం సాధించింది. దీంతో సీఎస్ 7 భూములు పూర్తిగా ప్రభుత్వానికి చెందినవే అని తీర్పు స్పష్టమైంది.

**చరిత్రాత్మక వారసత్వ నేపథ్యం:**

అస్మాన్ జాహీ పైగాకు చెందిన మక్తా భూములు (క్రమ సంఖ్య 230-254) 1950ల జాగీర్ అబాలిషన్ చట్టం తర్వాత ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లాయి. అయితే ఈ భూములపై తమ స్వంత హక్కు ఉందని పలువురు వారసులు కొనుగోలుదారులు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. అస్మాన్ జాహీ పైగాకు చరిత్రాత్మక వారసత్వ నేపథ్యం ఉంది. హైదరాబాద్ నవాబుల కుటుంబమైన అస్మాన్ జాహీ పైగాకు మక్తా భూములు వారి అధీనంలో ఉండేవి. 1958లో ఈ భూములను వారి కుటుంబ సభ్యులు మధ్య పంచాలని సివిల్ సూట్ (%జ.వా. చీశీ%.7/1958) వేయబడింది. 1950లో వచ్చిన జాగీర్ అబాలిషన్ చట్టం కింద, ఈ భూములన్నీ ప్రభుత్వానికి న్యాయపరంగా అప్పగించబడ్డాయి. 1959లో న్యాయస్థానం ప్రాథమిక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పులో క్రమ సంఖ్య 230 నుండి 254 భూములు (మక్తాలు) అప్పటి వరకు ప్రభుత్వం అదుపులోనే ఉంటాయని స్పష్టం చేసింది. అయినప్పటికీ, పలు పిటిషన్లు తదుపరి సంవత్సరాల్లో ప్రవేశపెట్టబడ్డాయి. దీంతో వివాదాలు ప్రారంభమయ్యాయి. ప్రైవేట్ వ్యక్తులు తమకు రిజిస్ట్రేషన్ డీడ్ల ఆధారంగా హక్కులు ఉన్నాయని వాదించారు. ప్రభుత్వం మాత్రం ఈ భూములు జాగీర్ చట్టం ప్రకారం ప్రభుత్వ సొత్తు అని స్పష్టం చేస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు సిఎస్ 7 భూములపై ప్రభుత్వానికి హక్కు చట్ట బద్ధమని ధ్రువీకరించేలా ముఖ్యమైన తీర్పును వెలువరించింది. అందులో క్రమ సంఖ్య 230-254 భూములు పూర్తిగా ప్రభుత్వ హక్కు కింద ఉంటాయని స్పష్టం చేసింది. న్యాయస్థానం వివిధ పిటిషన్లను పరిశీలించి, ప్రభుత్వం పక్షాన తుది తీర్పు ఇచ్చింది. మక్తా భూములు ప్రభుత్వ ఆస్తులు అంటూ కోర్టు తేల్చింది. ఈ భూములు ఎలాంటి హక్కుల వినిమయం లేకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయన్నది. బోర్డ్ ఆఫ్ రెవెన్యూ నుండి రిలీజ్ ఆర్డర్లు లేకపోవడం వల్ల, ఈ భూములను తిరిగి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేమని కోర్టు నొక్కి చెప్పింది. 230-254 భూములపై హక్కులను పునర్విభజన చేయడం అసాధ్యమని కోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో ప్రభుత్వం విజయం సాధించినట్లయియింది. జాగీర్ అబాలిషన్ చట్టం ప్రకారం, ఈ భూములు ప్రభుత్వానికి పూర్తిగా చెందినవి అని స్పష్టం చేసింది. పిటిషనర్లు సమర్పించిన నమోదు కాని అనధికార డీడ్లు చెల్లుబాటు కావని కోర్టు తేల్చింది.

ప్రైవేట్ వ్యక్తుల వాదనలపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సీఎస్ 7 భూములపై హక్కు ఉందని వాదించిన ప్రైవేట్ పిటిషనర్లు కోర్టు ముందు తగిన ఆధారాలు చూపలేకపోయారు. కోర్టు వారి పిటిషన్లను ఖండించి, ప్రభుత్వ హక్కును బలపరిచింది. పిటిషనర్లు అనధికారిక ఆసైన్‌మెంట్ డీడ్ల ఆధారంగా తమ హక్కులను నిరూపించేందుకు శతవిధాల ప్రయత్నించారు. కానీ, సెక్షన్ 17, రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ఈ డీడ్లు చట్టబద్ధంగా చెల్లవని కోర్టు అనేక అంశాలను పరిశీలించి తీర్పునిచ్చింది. నిజమైన హక్కులపై దృష్టి సారించి పత్రాలు లేదా ఆధారాలు లేకుండా భూములపై హక్కు వాదనలు చేయడం సమర్థవంతమైన న్యాయవ్యవస్థకు

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..

# జరభద్రం!

10

## 25 కోట్ల ప్రభుత్వం

# భూమి హాంఫట్!

- దుండిగల్ రెవెన్యూ కార్యాలయం కూతవేటు దూరంలో ప్రభుత్వ భూమి స్వాహా
- కంటైనర్లు వేసి అడ్డదారిలో ట్రైబల్ వెల్ఫేర్ స్థలాన్ని కమ్మేసిన కబ్జాదారులు
- రెవెన్యూ అధికారుల కళ్లముందు తతంగం జరుగుతున్నా అటు వైపు చూడని రెవెన్యూ అధికారులు
- ట్రైబల్ వెల్ఫేర్ స్థలం కాపాడుతారా లేదా లేదా చూడాల్సిందే

2











**కుత్బుల్లాపూర్ -నవభూమి ప్రతినిధి, జనవరి 11:** ప్రభుత్వ స్థలం కనిపిస్తే, పోస్తే భూబకాసురులు తెల్లవారే సరికి భూబకాసురులు వాలిపోయారు. దొమ్మరపోచంపల్లి పరిధీలోనీ సర్వేనెంబర్ 120/11లో కంటైనర్లు వేసి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు భూబ కాసురులు కాజేసేందంకు రంగంలో ది . ,దుండిగల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 120/11 లోని రెండు ఎకరాల 25 గుంటల ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు ఐపీఎస్ ఆదేశాలతో 9 ఏళ్ల క్రితం స్థానిక రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహల కోసం కేటాయించారు, స్థానిక ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు లు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కలిసి హాస్టల్ భవన నిర్మాణాల కోసం 2019 లో భూమిపూజచేశారు, కబ్జాదారులు కోర్టును ఆశ్రయించడంతో హాస్టల్ భవన నిర్మాణానికి బ్రేక్ పడింది,కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగానే సంబంధిత భూమిలో కంటైనర్లు వేసి కబ్జాలు జోరుగా సాగిస్తున్నారు,కబ్జాలపై వరుసగా వార్తా కథనాలు వెలువడుతున్నా రెవెన్యూ అధికారులకు అనేక ఫిర్యాదులు అందినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. ఇటీవల కబ్జాల పర్వం జోరందుకుంది, కాసులకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ అధికారులు, కబ్జాదారులు పరోక్షంగా ఒకరికొకరు మిలాకత్ అయినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి,కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలం కబ్జాలతో కనుమరు గవుతుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం, స్థానిక ఆర్ ఐ కనుసన్నల్లోనే అక్రమనిర్మాణాలు జోరందుకున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి, సర్వే నంబర్ 120 లో 59 జీవో పేరుతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ట్రైబల్ వెల్ఫేర్ కోసం కేటాయింపుల్లో భాగంగా.దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 120 లోని ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు ఐపీఎస్ 2015లో ట్రైబల్ వెల్ఫేర్ విభాగం కమీషనర్ అభ్యర్థనమేరకు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలకోసం అనువైన ప్రభుత్వ భూమిని కేటాయించాలంటూ సిఫారసు చేశారు, పరిశీలించిన స్థానిక రెవెన్యూ అధికారులు 120/11 లోని ప్రభుత్వ భూమిని ఐదు సబ్ డివిజన్లు గా విభజించి 2016 జులై 8న ప్రొసీడింగ్ నంబర్. ఎల్సీ3/2226/2016 కింద 0.25 గుంటలు,ప్రొసీడింగ్ నంబర్.ఎల్సీ3/2185 కింద 0.20 గుంటలు,ప్రొసీడింగ్ నంబర్.ఎల్సీ3/2184 కింద 0.20 గుంటలు,ప్రొసీడింగ్ నంబర్.ఎల్సీ3/2183 కింద 0.20 గుంటలు,ప్రొసీడింగ్ నంబర్.ఎల్సీ3/2178 కింద 0.20 గుంటలు మొత్తం 2.25 ఎకరాల ప్రభుత్వ భూమిని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల కోసం కేటాయించారు,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో స్థానిక శాసన సభ్యులు కె.పి వివేకానంద,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శాసన మండలి సభ్యుడు శంభిపూర్ రాజులు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కలసి 2019 లో భూమి పూజ చేశారు,

# హకింపేట్ క్రికెట్ గ్రౌండ్‌లో 36వ జెజి ఇరానీ ఛాలెంజ్ క్రికెట్ కప్ ప్రారంభం







**ఖైరతాబాద్, జనవరి 11 (నవభూమి ప్రతినిధి)-** 36వ జె. జి. ఇరానీ ఛాలెంజ్ క్రికెట్ కప్ - 2025 ఈ రోజు ఉదయం 10:15 గంటలకు హకింపేట్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ వంశీ మోహన్ రెడ్డి (డీజీపీ కార్యాలయం) హాజరయ్యారు. క్రీడల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, యువత శారీరక ఆరోగ్యం, క్రీడా నైపుణ్యాలు, మానసిక ధృడత్వం పెంపొందించుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్య అతిథి వ్యాఖ్యానించారు.కప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు, క్రికెట్ ప్రేమికులు, హకింపేట్ క్రీడా సమాజ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్




**కుత్బుల్లాపూర్ - జనవరి 11 (నవభూమి ప్రతినిధి)- :** లోమేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు

# 25 కోట్ల ప్రభుత్వం భూమి హాంఫట్

**(1 వ పేజీ తరువాయి)** కబ్జాదారులు కోర్టుకు వెళ్లడంతో నిర్మాణాలు భూమి పూజ దశలోనే ఆగిపోయాయి,కోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమనిర్మాణాలు జరుగుతున్నా, నియంత్రించాల్సిన రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం చూస్తే పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. కోర్టుతప్పుదోవపట్టిస్తూ. కబ్జాదారులు కబ్జాలకు తెర లేపారు. దొమ్మర పోచంపల్లి సర్వే నంబర్ 120/11 లోని ప్రభుత్వ భూమిని కాజేసేందు కొందరు కబ్జాదారులు స్కెచ్ వేశారు,ఈ క్రమంలో కోర్టును పక్కదోవ పట్టిస్తూ సర్వే నంవర్ 127 లోని ప్రయివేట్ భూమిని చూపిస్తూ సర్వే నంబర్ 120/11 ప్రభుత్వ భూమికి కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించి కోర్ట్ ఆర్డర్ ను అడ్డంపెట్టుకొని 58,59 జీవో ల పేరుతో అక్రమనిర్మాణాల దందా ప్రారంభించారు,ట్రైబల్ వెల్ఫేర్,రెవెన్యూ అధికారుల సమన్వయ లోపంతో విలువైన కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం కబ్జాలకు గురి అవుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు, , రెవెన్యూ అధికారులు ఉన్న లేరన్న ప్రచారం జరుగుతుంది. ఇదేమని అడిగే నాధుడే లేకపోవడంతో భూబకాసురుసురులు రెచ్చి పోతున్నారు.

ఇప్పటికైనా ట్రైబల్ వెల్ఫేర్ భూకబ్జదారులనుంచి రక్షిస్థారా లేదా చూడాల్సిందే

# దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో సంక్రాంతి పూజ కార్యక్రమాలు

■ ఆలయ చైర్మన్





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** 11.01.2025 శనివారము నుండి 13.01.2025 సోమవారము వరకు అయోధ్యలోని రామ్ లల్లా (బాల రామ్) ప్రతిష్ఠాపన మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని " ప్రతిష్ఠాలి లిద్వాదశిలి " వేడుకలు,

భోగి మకర సంక్రాంతి పర్వ దినములు ప్రారంభము అయినవి.

10.1.25 నాడు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కార్యక్రమములు :-

- ఉ.5.00 గం.ల నుండి ఉత్తరము వైపు గల ప్రవేశ ద్వారము గుండా దర్శనము
- ఉ.7.00 గం.లకు బాబా వారికి తులసిమాలతో అలంకరించుట
- ఉ.8.00గం.లకు పాండరంగ విఠల్, రుక్మిణి (పండరిపూర్), మహా లక్ష్మీ (కొల్హాపూర్), అయోధ్య రామ్ లల్లా (బాల రామ్) లకు అలంకారము, పురుష సూక్తము, సూక్తముతో షోడశోపచార పూజ, హారతి కార్యక్రమము
- ఉ.9.00 గం.లకు భక్తులచే సుదర్శన హెూమం (సంస్థాన్ యాగశాల నందు)
- మ.1.00 గం.కు పాండరంగ విఠల్, రుక్మిణి (పండరిపూర్), మహా లక్ష్మీ (కొల్హాపూర్), అయోధ్య రామ్ లల్లా (బాల రామ్) లకు నైవేద్య నివేదన, హారతి
- మ.3.00 గం. లకు భక్తులచే విష్ణు సహస్రనామ స్తోత్రము పారాయణ
- రా.7.00 గం.లకు పండరిపూర్ పాండురంగ విఠల్ - ప్రత్యేక భజానా కార్యక్రమము.
- రా.8.30 ని.లకు పాండరంగ విఠల్, రుక్మిణి (పండరిపూర్), శ్రీ మహా లక్ష్మీ (కొల్హాపూర్), అయోధ్య రామ్ లల్లా (బాల రామ్) లకు హారతి

గమనిక :

- భక్తులు తులసి దళములు, వివిధ పూలు స్వయముగా సమర్పించ వచ్చును.
- తేదీ. 14.1.2025 వరకు అరుదైన పాండరంగ విఠల్, రుక్మిణి (పండరిపూర్), మహా లక్ష్మీ (కొల్హాపూర్), అయోధ్య రామ్ లల్లా (బాల రామ్) దర్శనము సంస్థానంలో ఏర్పాటుచేయబడినది.
- భక్తులు ఈ సదవకాశమును వినియోగించు కోవలసినదిగా కోరుచున్నాము.

# అంగన్వాడీ విద్యార్థుల యూనిఫామ్ ఆవిష్కరణ

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 11:** అంగన్వాడీ విద్యార్థులకు అందజేసే యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి సీడీపీఓగా బాధ్యతలు స్వీకరించిన కవిత శనివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిడిపిఓ కవితను ఎమ్మెల్యే గాంధీ శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రములో చదువుతున్న పిల్లలకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు పౌష్టికాహారాన్ని నిర్ణీత సమయంలో అందించాలని, చిన్న పిల్లలకు, గర్భిణీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. అన్ని రకాల వసతులు కల్పిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో విద్యను అందించాలని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు కోమలి, మాధురి, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# వెంకటేశ్వరునికి ఘనంగా సర్వాంగాభిషేకం

**ఎర్రుపాలెం, నవభూమి, జనవరి 11:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి శనివారం ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ అర్చకులు రాజీవ్ శర్మల ఆధ్వర్యంలో పంచామృతాలతో ఘనంగా సర్వాంగాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలుచేశారు.అనంతరం స్వామివారికి,అమ్మ వార్లకుముత్యాల కవచ అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు.వేద పండితులు సుప్రభాత సేవ,సహస్ర నామార్చన,వేద పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళ లు పొంగళ్ళు చేసి స్వామి వారికి నివేదన చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలి వేలుమంగా, పద్మావతి అమ్మవార్లను పల్లకిసేవతో గోవిందనామ స్మరణల మధ్యన నిత్యకళ్యాణం వేదిక వద్దకుతీసు కునివచ్చిఅంగరంగవైభవంగా స్వామి వారికి నిత్యకళ్యాణం నిర్వహించి భక్తు లకు తీర్థప్రసాదాలను అందించారు.భక్తు లు స్వామివారి ఆలయంతో పాటుగా అన్ని ఉపఆలయాలను దర్శించు కున్నారు.వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఆలయానికి రావడానికి మదిర నుండి బస్సు ఉదయం ఒక్క ట్రిప్పు మాత్రమే ఉన్నది.తెలంగాణ ప్రాంతాల నుండి ఆలయానికి రావడానికి బస్సు సౌకర్యాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలోధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహనరావు,సూపర్నెంట్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, కృష్ణప్రసాద్,వేదపండితులు విజయ కృష్ణ, సాయిఅభిలాష్,అర్చకులుమురళీ మోహనశర్మ,సుదర్శన శాస్త్రి,మార్తి వెంకట రమణ,రఘు రామకృష్ణ శాస్త్రి,సుబ్ర హ్మణ్య శాస్త్రి,రామకృష్ణ శాస్త్రి,శ్రీనివాస్, సిబ్బంది,భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరైన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు

# ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి





**కుత్బుల్లాపూర్ -జనవరి 11:(నవభూమి ప్రతినిధి)** ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగింది. అదేవిధంగా ఏలూరు సత్య (నాని) పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎస్ రావు,రాజు, శ్రీనివాసరాజుమీసాల రాజు ప్రశాంత్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా 2వసారి ఎన్నికైన రాచనోళ్ల లక్ష్మి



**కుత్బుల్లాపూర్ - జనవరి 11:(నవభూమి ప్రతినిధి,)** తన రాజకీయ గురువు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ శ్రీ కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి,నియామక పత్రాన్ని ఆయన చేతుల మీదుగా స్వీకరించిన రాచనోళ్ల లక్ష్మి. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

- కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది :టియస్‌యస్ చైర్మన్ : వెన్నెల గద్దర్







**హైదరాబాద్ - జనవరి 11:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో గోస పడుతున్న నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పుడున్న సాంస్కృత సారధి పరిది విస్తృతం చేసి అందరికీ న్యాయం జరిగేల చూస్తానని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు, రవీంద్ర భారతి వేదికగా విధ్వంస జీవన విధానం - సాంస్కృతిక చైతన్యం అనే సదస్సును పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి గోసపడ్డ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు, త్వరలో ఒక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా సూచనలు తీసుకొని ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని ఆయన అన్నారు, కళాకారుల ఉపాధి కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన హామీ ఇచ్చారు,ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉందని, తెలంగాణ ఉద్యమం గొప్ప త్యాగదనుల ఉద్యమం అని ఆ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నకవులు కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాలదని కావున త్వరలో కళాకారుల గురించి ప్రభుత్వంతో చర్చించి సానుకూల స్పందన వచ్చేలా చేస్తానని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు, ఓయూ జేఏసీ నేత కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాలు కావాలని కోరటం ప్రజాస్వామిక హక్కుని, నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున 720 మంది లిస్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వారికి ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు,

కవి రచయిత ఉద్యమ నేత నేర్నాల కిషోర్ మాట్లాడుతూ,గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఇగో అగో అని ఆశ చూపిస్తూ వారి జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు, టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి పాటనై ఆటనై జీవిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి పాట పాడలేదని, కళాకారుల జీవనస్థితిగతుల గురించి మంత్రికి విన్నవించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేతలు అనుమోజు వెంకటేష్ నకరికంటి కిరణ్, వివిధ ప్రజా సంఘాల నేతలు కవులు రచయితలు గజవెల్లి ప్రతాప్, పందిరి సైదులు, నకరికంటి చిరంజీవి, కొంద్ర కుమార్, పేరాల యాదగిరి, గ్యార యాకయ్య, సందమల్ల నరేష్, మట్టెడ కవిత, వరంగల్ రవి, పుష్ప, నర్మదా, శారద, శ్రీనివాస్ యాదవ్, పెన్నింటి దాసు, బాలు, సలీం,పుష్పలత, హైమద్, చిట్టిబాబు, సంపత్, పాట మహేష్,రాజశ్రీ, మెదక్ సత్తన్న,గోనెల సమ్మయ్య,ఎర్రవల్లి శ్రీనివాస్, ప్రసాద్, ఖమ్మం ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్, జనవరి 11, నవభూమి ప్రతినిధి-** ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీలో 2 కోట్ల 2 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో 2 కోట్ల 2 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ , మున్సిపాలిటీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ వై చైర్మన్ మాధవరెడ్డి తదితరులకు తో కలిసి మున్సిపాలిటీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని చెప్పారు. సీఎం అమలుపరుస్తున్న 6 గ్యారంటీలు దేశంలో ఎక్కడ లేవని చెప్పారు. జనవరి 26 నుండి రైతు భరోసా అందిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలోనూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ఎన్ని నిధులైన ఇస్తుందని మహేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని అన్నారు. ఘట్కేసర్ లో త్వరలో మరిన్ని నిధులతో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేస్తున్నట్లు మహేందర్ రెడ్డి వెల్లడించారు

# పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

- శేరి మమతా సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, జనవరి 11, (నవభూమి ప్రతినిధి) :** పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి బింబిస్తాయని శేరి మమతా సతీష్ రెడ్డి అన్నారు. శనివారం కేపీహెచ్బీ కల్చరల్,వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం కేపీహెచ్ బీ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరి మమతా సతీష్ రెడ్డి పాల్గొని మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీలో మహిళలు సంతోషంగా పాల్గొని వారి వారి ఆలోచనలు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేసి సందడి చేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఒకటి నుంచి ఆరు వరకు బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మహా గాయత్రి కాలనీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహణ





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** జిహెచ్ఎంసి మహా గాయత్రి కాలనీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించడమైనది ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహణ కొనసాగించారు ఈ కార్యక్రమంలో 13 మంది పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఒకరికి కన్సోలేషన్ బహుమతిగా జడ్జెస్ శ్రీదేవి రేష్మ శారద పావని నిర్ణయించ నైనది పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సాహక బహుమతులు కమిటీ వారు అందజేశారు, ఇక్కడికి విచ్చేసిన ప్రజలకు స్నాక్స్ అందజేశారు. సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీల గురించి ఇక్కడికి విచ్చేసిన మహిళలు ఎంతో ఉత్సాహంగా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు, దేవ్ సింగ్, లింగం, చుక్కారెడ్డి, మధు, రఘునాథ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, జి రవీందర్, శంకర్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్- జనవరి 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కృషి కాలనీ సాయి బాబా నగర్ నందు కమ్యూనిటీ హాల్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 10లక్షల మంజూరు అయిన సందర్భంగా ఈరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .అనంతరం కృషి కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు శాల్వాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ది రాములు, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు



# యాసంగిలో రైతులకు నీళ్లు ఇస్తేనే పంట వేస్తారు

- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ఆళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి ,బీఆర్ఎస్వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,చింతం సదానందం
- తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్

**హైదరాబాద్, జనవరి 11, నవభూమి ప్రతినిధి-** రైతులు పండుగ సంతోషంగా చేసుకోలేని దుస్థితి ప్రభుత్వం కల్పించింది రైతులకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది రైతు భరోసా అమలు విషయంలో కలెక్టర్లపై సీఎం భారం పెట్టారు, రైతులు పంట సాగు చేస్తేనే రైతు భరోసా ఇస్తామని అంటున్నారు, యాసంగిలో రైతులకు నీళ్లు ఇస్తేనే పంట వేస్తారు, క్రిష్ణా బేసిన్ లో యాసంగి పంటకు నీళ్లు ఇవ్వలేమని, ప్రభుత్వం చేతులు ఎత్తివేసింది, సాగునీరు లేకపోతే రైతులు పంటలు వేయరు, సాగు చేయకపోతే రైతు భరోసా,పంట బోనస్ ప్రభుత్వం ఇవ్వదు వర్షాకాలంలో పంట పండితే మా ఘనత అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు కోటీ 57 లక్షల టన్నుల వరి పంట పండింది 16 లక్షల టన్నుల వడ్లు మాత్రమే సేకరించామని ప్రభుత్వం చెప్పింది సేకరించిన వడ్లకు పూర్తిగా బోనస్ ఇవ్వలేదు మేము దివాళా గాళ్లమా...మాకు అనుభవం లేదా అని కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పారు నోటికి వచ్చిన హామీలను కాంగ్రెస్ నేతలు ఇచ్చారు ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడానికి మేము కారణం కాదని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు కేసీఆర్ ప్రభుత్వంపై నెపం నెట్టి పబ్బం గడుపుకుంటున్నారు కేసీఆర్ కంటే గొప్పగా చేస్తామని చెప్పింది మీరే కదా రైతులకు ఇవ్వడానికి లెక్కలు వేస్తున్నారు రైతులు ఇప్పటి నుండి మీ లెక్క కట్టడానికి సిద్దంగా ఉన్నారు కరెంటు ఎప్పుడు వుంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది గత యాసంగిలో



రైతుల పంటలు ఎండిపోయాయి సాగు చేయని భూములకు రైతు భరోసా ఎగ్గొడితే అంతకంటే దుర్మార్గం ఉండదు వర్షాలు పడ్డా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది రైతులకు ఆంక్షలు ఎందుకు...? కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు దుర్వినియోగం అయిందని నిరూపిస్తారా వ్యవసాయ శాఖా మంత్రి, డిప్యూటీ సీఎం గ్రామంలో రైతు బంధు దుర్వినియోగం అయిందని నిరూపిస్తారా రైతు బంధు దుర్వినియోగం అయిందని ఎక్కడా ఆధారాలు లేవు రైతులను దొంగలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్రీకరిస్తుందా రైతుబంధు అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకుంటుందా...? 20 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని అసత్య ప్రచారం చేస్తున్నారు రైతుబంధు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది రైతు భరోసా కింద 5వేలు ఎక్కువ ఇస్తామని మాట్లాడింది మీరు కాదా రుణమాఫీ కింద 3,500 కోట్లు ఇంకా రైతులకు చేరలేదు రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు రాష్ట్రాల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు విఫలం అయ్యాయి కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించుకుంటున్నాయి కాంగ్రెస్,బీజేపీ నేతలు ఒకరిని ఒకరు రక్షించుకుంటున్నారు ఏసీబీ కేసు రిజిస్టర్ చేస్తే ఈడీ ఎందుకు దర్యాప్తు చేస్తోంది మేము అధికారంలో ఉన్న పదేళ్లల్లో క్రిష్ణా నీళ్లను కేంద్రం పంచలేదు బిఆర్ఎస్ బీజేపీ బీ టీమ్ అని కాంగ్రెస్ ప్రచారం చేసింది ఇప్పుడు ఎవరు ఎవరికి బీ టీమ్ అనేది బయటపడింది కేసీఆర్ ను బలహీనపర్చడం కాంగ్రెస్,బీజేపీ లక్ష్యంగా మారింది కాంగ్రెస్ నాయకులకు ఇక్కడ నొప్పి పుడితే ఢిల్లీ బీజేపీ నాయకులు మలాం రాస్తున్నారు .ఎంఐఎం తో కలిసి మోడీ ని ఎదుర్కొంటాం అని రేవంత్ రెడ్డి అంటే బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు .ఎంఐఎం బీ ఆర్ ఎస్ సంబధాల పై అదే పనిగా మాట్లాడిన బీజేపీ నేతలు కాంగ్రెస్ ఎంఐఎం బంధం పై ఎందుకు మాట్లాడటం లేదు

# స్వాతంత్ర్యోద్యమంలో లాల్ బహదూర్ శాస్త్రి ప్రముఖ పాత్ర

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి
- కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా వర్ధంతి వేడుకలు

**కూకట్‌పల్లి, జనవరి 11, (నవభూమి ప్రతినిధి) :** భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో లాల్ బహదూర్ శాస్త్రి ప్రముఖ పాత్ర వహించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. భారత దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా శనివారం కేపీహెచ్ బీ కాలనీలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి ఆయనతో పాటు స్థానిక నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920లలో భారత స్వాతంత్ర్యోద్యమంలో తన స్నేహితుడు నితిన్ ఎస్లావత్ తో కలసి చేరాడు. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్లాల్ నెహ్రూ కు నమ్మకస్తుడైన అనుచరుడయ్యాడన్నారు. భారతదేశ ప్రభుత్వంలో చేరి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే



మంత్రిగా (1951%-%56), తరువాత హెూంమంత్రి గానే కాక ఇతర భాద్యతలను కూడా చేపట్టారన్నారు. ఇండో-పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని నడిపించాడు. అతని నినాదం జై జవాన్ జై కిసాన్ యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండి పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో బి సంజీవరావు, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, మారుతి, పొన్నం రజిత, జోజమ్మ, అరవింద చౌదరి, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, బాబురావు, రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు

# పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ -2025 క్యాలెండర్ ఆవిష్కరణ

- ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్ పర్లపల్లి నారాయణ




**ఖైరతాబాద్, జనవరి 11 (నవభూమి ప్రతినిధి)-** ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను రవీంద్ర భారతి ప్రాంగణంలో ఆవిష్కరించారు. పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పర్లపల్లి నారాయణ 2025 సంవత్సర క్యాలెండర్ ప్రచురించారు. ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కుసుమ భోగరాజు, పసుల లక్ష్మణ్ ల చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్



ఆవిష్కరించారు. చక్కని నాణ్యమైన క్యాలెండర్ వివిధ మతాలకు సంబంధించిన ప్రత్యేక కేలండర్లు తయారు చేయించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ డా. కుసుమ భోగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేయాలని సదుద్దేశంతో లయన్ పర్లపల్లి నారాయణ "పిసిటీ" స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం డైరీలు ప్రచురించి పంపిణీ చేశారు. ఈ సంవత్సరంలో అందమైన క్యాలెండరు ప్రచురించి పంపిణీ చేస్తున్నారని ప్రశంసించారు . ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు యోహాన్, గన్నెపూడి రామారావు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ప్రీమియర్ అవార్డులు (సీజన్-6) తెలంగాణ సారస్వతపరిషత్, హైదరాబాద్‌లో రవి పారిపల్లి వ్యవస్థాపకుడు అవార్డ్స్ ప్రదానం






**ఖైరతాబాద్, జనవరి 11 ( నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ సరస్వతి పరిషత్ నందు నేషనల్ ప్రీమియర్ అవార్డుల కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. రవి శ్రీ పారిపల్లి వ్యవస్థాపకుడు నిర్వహణలో అట్టహాసంగా ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాట్య విన్యాసములు చూపరులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ నటనను ప్రదర్శించిన విద్యార్థులకు నేషనల్ ప్రీమియర్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు పాల్గొన్నా ప్రముఖ వక్తలు అభినందలు తెలియజేశారు. అవార్డు గ్రహీతలు ఉస్వర, సహస్ర, దా. ఎం జి వి సీతాపతి, మొక్షిత, మనస్వని రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ( గుంటూరు జిల్లా) హ్యూమన్ రైట్స్ ఛైర్మన్ బాల్ శెట్టి చెర్రీ గౌడ్, రామచంద్ర, సుమన్, రైటర్ సింగర్ (వరంగల్), వేణు గోపాల్ (నిజామాబాద్) తదితరులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## తెలంగాణకు రేవంత్ గుడ్ న్యూస్: నెలాఖరుకల్లా శంకుస్థాపన

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి శంకుస్థాపనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంకల్పించింది. ఈ అసుపత్రి ద్వారా పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. గోషామహల్ పోలీస్ స్టేడియం స్థలంలో ఈ ఆసుపత్రి నిర్మితం కాబోతోంది. దీనికి సంబంధించిన ప్రణాళికలపై రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆయన నివాసంలో ఈ సమావేశం ఏర్పాటైంది. వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ ఛొంగ్తు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్.. ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. %ూశ్రీంశీ =ఝఃం% "కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు యువకులు మృతి" ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన చేయడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గోషామహల్ పోలీస్ స్టేడియంలో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వీలైనంత త్వరగా వైద్య, ఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్‌లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ మ్యాప్‌లల్లో రేవంత్ రెడ్డి పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు.

# నాగార్జునసాగర్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసి, గిరిజన ప్రజా ప్రతినిధుల శిక్షణా శిబిరం ముగింపు సమావేశం

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరు

**హైదరాబాద్, జనవరి 11, నవభూమి ప్రతినిధి-** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు బాధ్యత సంపూర్ణంగా తీసుకుంటా .. సర్వరోగ నివారిణి సబ్ ప్లాన్ చట్టం స్వాతంత్ర పోరాటం కోసం వెనుకడుగు వేయని ధీరోదాత్తులు ఆదివాసీలు, గిరిజనులు హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో.. టిఆర్ఎస్ పాలనలో హక్కులు కాదు.. మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయామని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు కాంగ్రెస్ వస్తే రైతు భరోసా ఉండదు అని ప్రచారం చేశారు కానీ మేము 10,000 కు అదనంగా 2000 కలిపి 12,000 ఇవ్వబోతున్నాం దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేదలకు జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబోతున్నాం. ఒక్కో దఫా 6000 చొప్పున సంవత్సరంలో రెండు దఫాలుగా 12,000 భూమిలేని పేదల ఖాతాల్లో జమ చేస్తాం కాంగ్రెస్ శ్రేణులు ధైర్యంగా గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి గిరిజనుల కోసం తెచ్చిన పీసా, అటవీ హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తాం. అటవీ సంపదలో గిరిజనులకు హక్కులు అన్ని ఇందిరమ్మ రాజ్యంలో వస్తాయి. ఐటీడీఏలకు పునర్జీవం కల్పిస్తాం. కావలసిన బడ్జెట్ కేటాయిస్తాం, నిరుద్యోగులకు శిక్షణ ఇస్తాం, స్వయం ఉపాధిని కల్పిస్తాం భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, సామాన్యుల హక్కులను కాల రాయాలని పెద్ద కుట్ర జరుగుతుంది రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనందరినీ రక్షిస్తుంది రాహుల్ గాంధీ ఈ మార్గంలో వేగంగా నడుస్తున్నారు అంతే వేగంగా కాంగ్రెస్ శ్రేణులు నడవాలి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తూచా తప్పకుండా.. సంపూర్ణంగా అమలు బాధ్యత నేనే తీసుకుంటాను, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నాజనసాగర్ లో ఏర్పాటుచేసిన ఆదివాసీలు, గిరిజనుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ కి సంబంధించి తాను చీఫ్ విప్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్టానానికి ఒక నివేదిక ఇచ్చి తూచా తప్పకుండా అమలు చేయాలని కోరాం. ఆ తర్వాత తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఆమోదం పొందిందని తెలిపారు. ఈ చట్టాన్ని మొదలుపెట్టిన వ్యక్తిగా, బిల్లును ఆమోదింప చేసిన వ్యక్తిగా నాకు సంపూర్ణ అవగాహన ఉంది.. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా పార్టీ నాకు అవకాశం ఇచ్చింది, అమలు చేసే బాధ్యత తనపై సంపూర్ణంగా ఉందని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం సర్వరోగ నివారిణిగా అభివర్ణించారు. అన్ని శాఖల సెక్రటరీలను సమావేశపరచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం నిధుల కేటాయింపు జరుగుతుందా? లేదా? అని నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించాను. ఇప్పటికే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారని, మిగిలిన వారితో నివేదికలు తెప్పించి త్వరలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 10 శాతం నిధులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉండటంతోనే సబ్ ప్లాన్ చట్టం అమలు చేయగలుగుతున్నామని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేయాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులను డిప్యూటీ సీఎం కోరారు. ఐటీడీఏలను పునర్జీవింప చేస్తాం, వాటికి కావాల్సిన బడ్జెట్ కేటాయించి నిరుద్యోగులకు శిక్షణ కల్పించి స్వయం ఉపాధిని కల్పిస్తాం అన్నారు. ఈ దేశ సంపద, వనరులు ఇక్కడి ప్రజలకే థామశా ప్రకారం అందాలి తప్ప కార్పోరేట్ శక్తులకు కాదు అన్నారు. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, రాజ్యాంగం ద్వారా సామాన్యులు పొందిన హక్కులను కాలరాసేందుకు కుట్ర జరుగుతుంది అన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనందరినీ రక్షిస్తుంది, రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ నడుము బిగించారు సంవిధాన్ సమ్మేళన్ పేరిట ఆయన దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని వారు వేగంగా అడుగులు వేస్తున్నారు అంతే వేగంగా పార్టీ శ్రేణులు రాజ్యాంగ రక్షణకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పీసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని 100% సంపూర్ణంగా అమలు చేస్తాం అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేపట్టిన పాదయాత్రలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని ఇల్లు లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చెప్పాను. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో హక్కులు కాదు మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయాం అని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు అని అన్నారు. తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం. పది సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలకు 22,500 కోట్లు ఖర్చుపెట్టి మొదటి దశలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్రంలో ఇల్లు నిర్మించనున్నాము. ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఒక లక్ష రూపాయలు జత చేసి ఆరు లక్షల వ్యయంతో ఇల్లు నిర్మించనున్నాము. ఈ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అందించబోతున్నాము. సాగు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా కింద జనవరి 26 నుంచి 12,000 జమ చేయబోతున్నాం. కాంగ్రెస్ వస్తే రైతు భరోసా ఉండదని బి ఆర్ ఎస్ నేతలు ప్రచారం చేశారు కానీ మేము 10 వేలకు మరో రెండు వేలు కలిపి 12000 రైతుల ఖాతాలో జమ చేయబోతున్నాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వబోతున్నాం ఈ పథకాలన్నిటిని కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఊరురా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు. ఆదివాసీలు భూమిని తల్లిగా, నదులను రక్తం మాంసాలుగా భావిస్తారు, వాటి నుంచి వారిని దూరం చేస్తే ప్రాణం లేని శవాలతో సమానం. ఆదివాసీలపై ప్రేమ లేని వారు వాటి నుంచి వారిని దూరం చేసే ప్రయత్నం వేగంగా చేస్తున్నారని ఆరోపించారు. దేశ స్వతంత్రం కోసం రాంజీ గోండు, కొమురం భీం, బిర్సా ముండా పెద్ద ఎత్తున పోరాటం చేశారని, దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు సైతం ఇచ్చేందుకు వెనుకాడని ధీరోదాతులు ఆదివాసీలు, గిరిజనులు అన్నారు. హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు. పిసా, అటవీ హక్కులు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ ఓ ఆర్, ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చట్టాలు ఇ0దుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన చట్టాలను అమలు చేసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అందరి పైన ఉందని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన భూముల్లో విద్యుత్ సౌకర్యం పొందేందుకు లైన్లో వేసే క్రమంలో అటవీ శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ఆ భూముల్లో సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి, మోటార్ల ద్వారా ఆయా భూములు సాగులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు .సౌర శక్తి ఉత్పత్తికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు

# హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుంచి లక్ష మందితో కర్రలు, నిరసన ర్యాలీ

**హైదరాబాద్, జనవరి 11, నవభూమి ప్రతినిధి-** అక్టోబర్ 2 తేదీన భారత రాజ్యాంగ పరిరక్షణ దళితులకు రక్షణ అనే నినాదంతో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుంచి లక్ష మందితో కర్రలు నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ గండమల్ల చెన్నయ్య చెప్పారు శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపిలోనికి అధికారంలో వచ్చినప్పటి నుండి నేటి వరకు ఏదో ఒక దగ్గర దేశంలో ప్రతిరోజు అట్రాసిటీ రాజ్యాంగ సహనం జరుగుతుందని విమర్శించారు రాజ్యాంగాన్ని కాపాడవలసిన పాలకులు దాన్ని మారుస్తామని బిజెపి మంత్రులు నాయకులు మాట్లాడడం మనం చూస్తూనే ఉన్నాం రాజ్యాంగాన్ని కాపాడవలసిన రక్షించవలసిన పాలకులు దాన్ని అమలు చేయకుండా ఆయన విమర్శించారు నేడు రెండు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్ వేదిక చేయకుండా సుప్రీంకోర్టు ద్వారా తూర్పు నుంచి రెండు దళిత కులాల మధ్య చిచ్చు పెట్టిందని ఆయన విమర్శించారు పార్లమెంట్ వేదికగా చట్టం ద్వారా తీసుకువస్తే దళిత వర్గాలకు వర్గీకరణ అంశంపై ఎలాంటి అభ్యంతరం లేకుండా పోయేదని బిజెపి వైఖరి పట్ల దళితులు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు దేశంలో పార్లమెంటు వేదికగా జరగా జరిగాయని ఈడబ్ల్యూఎస్ పెద్ద నోట్ల రద్దు 370 యాక్ట్ ఇలాంటి అనేక చట్టాలు బిజెపి పార్లమెంట్ ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పార్లమెంటు ద్వారా ఎందుకు చేయడం లేదని చెన్నయ్య ప్రశ్నించారు ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత మందాల భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగ మధ్య విభేదాలు సృష్టించారని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అంశంలో ఎజెండాలో 15 శాతను నుండి 20 శాతము పెరిగిన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ప్రైవేటు రంగంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర మాలమాడు జేఏసీ నేతలు మన్నే శ్రీధర్, బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రామ్ చందర్, ఏ వెంకటేశం తదితరులు పాల్గొని ప్రసంగించారు

# కెసిఆర్‌ను కలిసిన దుండిగల్ మునిసిపల్ కౌన్సిల్ నేత శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ - జనవరి 11:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ని గజ్వేల్‌లోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌తో దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ , తదితరులు.

# లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్మికులు



**కుత్బుల్లాపూర్ - జనవరి 11:( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం షాపూర్ నగర్ లో లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ నాయకులు శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులను శ్రీశైలం గౌడ్ సన్మాంచి...తాను నిరంతరం మీకు అందుబాటులో ఉంటానని, కార్మికులకు ఏ సహాయం కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కాంత రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను లక్ష్మణరావు పరుశురాం, వెంకటయ్య అశోక్, ఆంజనేయులు రమేష్ శివరాజ్, పి శ్రీనివాస్ , ప్రభాకర్ శంకరయ్య, హఫీజ్, నారాయణరెడ్డి, నరసింహారావు, వినోద్, కన్నయ్య, సుధాకర్ ,వెంకట స్వామి గౌడ్, విష్ణు రామ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు ఎంతో ఆదరణ

**తిరుమలాయపాలెం నవభూమి జనవరి 11-** సంక్రాంతి పండుగ సందర్భంగా పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు ఎంతో ఆదరణ సంతరించుకుంది నియోజకవర్గంలోని కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని రంగవల్లులను వేసేందుకు పోటీపడ్డారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీల్లో మండల వ్యాప్తంగా ఉన్న 40 గ్రామ పంచాయతీల పరిధిలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పిండిప్రోలు గ్రామానికి చెందిన మేకల కృష్ణవేణి గెలుపొందగా రెండో బహుమతి కొక్కిరేణి గ్రామానికి చెందిన నందిని మూడో బహుమతి పిండ్లిప్రోలు గ్రామానికి చెందిన..

# ఉత్సవ కమిటీ చైర్మన్ జేరిపేటి జైపాల్ అధ్యక్షతన ఎంబీసీ కార్పొరేషన్ వడ్డే ఓబన్న జయంతి

- రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ జేరిపేటి జైపాల్ అధ్యక్షతన జరిగింది
- జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ హాజరు



**ఖైరతాబాద్, జనవరి 11( నవభూమి ప్రతినిధి),** స్వాతంత్ర సమరయోధుడు గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర్ల ఐకాన్ వడ్డెర్ల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 218వ జయంతి ఉత్సవాలు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ జేరిపేటి జైపాల్ అధ్యక్షతన జరిగింది.ఈ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బి మహేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పుటల్లో ఎక్కాలంటే త్యాగం చేయాలి బ్రిటిష్ వారితో పోరాడిన వడ్డే ఓబన్న గొప్ప వీరుడని వారి త్యాగాలను మరవలేమని గుర్తు చేశారు కులాల వారీగా వేరువేరుగా ఉన్న మనందరం ఒకటే అన్నారు ఓవన్న జీవితాన్ని ఆధారంగా చేసుకుని వడ్డెర్లు హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ప్రజలు సొత్తును ప్రజలే అనుభవించాలని పిలుపునిచ్చారు రాష్ట్ర కులాల వారీగా జనాభా కోసం సర్వే చేయించడం జరిగిందని గుర్తు చేశారు 50% రిజర్వేషన్ గురించి పోరాడుతామని తెలియజేశారు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ జి నిరంజన్ పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు చెందిన వడ్డెర కులానికి చెందిన వడ్డే ఓబన్న దేశ స్వాతంత్ర కోసం పోరాడిన వీరు చాలా గొప్పదని గుర్తు చేశారు తెలంగాణ ప్రభుత్వం కులగనన చేపట్టిందని వడ్డెర్లకు తగిన న్యాయం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. సభాధ్యక్షులు శ్రీ జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ వడ్డే ఓపెన్ లాంటి పోరాట వీరుడు మా వడ్డెర కులంలో పుట్టడం వడ్డెర జాతికి గర్వకారణం అని అంటూ రాష్ట్రంలో 20 లక్షల జనాభా కలిగి ఉన్న వడ్డెర్లకు గతంలో ఉన్న %+.ూ% లు రాయితీలను కొనసాగించి వడ్డెర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి నివేదన చేశారు మరో ప్రత్యేక అతిథిగా వచ్చిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి పాల్గొని మాట్లాడుతూ బీసీలను ఎంబీసీలను గుర్తించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు మాజీ అధ్యక్షులు వి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ వడ్డెర్ల ఐకాన్ ఓబన్న అని పొగిడారు మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబుదెల్ల కత్వాల్ వడ్డెర్ల ఆత్మ గౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ శ్రీ జెరిపేటి సత్యనారాయణ రాజు పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన వడ్డే ఓబన్న జీవితం వడ్డెర్లకు స్ఫూర్తిదాయకమని అన్నారు వడ్డెర సంఘం తెలంగాణ గన్నుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి అంతయ్య పాల్గొని మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించడం వడ్డెర్లకు సంతోషదాయకమని అని అన్నారు ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అఖిలభారత వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మణ్ వేముల తిరుమల దేవి చెల్లంగుల కృష్ణయ్య గుంజా శ్రీను గుంజా రేణుక ఎత్తిరి మారయ్య శివరాత్రి ఐలమల్లు పల్లపు సమ్మయ్య

# ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉంది

- రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కూకట్‌పల్లి, జనవరి 11, (నవభూమి ప్రతినిధి) :** ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉందని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రవీంద్ర భారతి వేదికగా విధ్వంస జీవన విధానం - సాంస్కృతిక చైతన్యం అనే సదస్సును పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి గోస పడ్డ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోస పడుతున్న నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇప్పుడున్న సాంస్కృత సారధి పరిది విస్తృతం చేసి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కళాకారుల ఉపాధి కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం గొప్ప త్యాగదనుల ఉద్యమం అని ఆ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాలదన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుందన్నారు. ఓయూ జేఏసీ నేత కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ.. నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాలు కావాలని కోరటం ప్రజాస్వామిక హక్కుని, నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున 720 మంది లిస్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వారికి ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు.



త్వరలో కళాకారుల గురించి ప్రభుత్వంతో చర్చించి సానుకూల స్పందన వచ్చేలా చేస్తానని అన్నారు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. కవి రచయిత ఉద్యమ నేత నేర్నాల కిషోర్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఇగో అగో అని ఆశ చూపిస్తూ వారి జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు, టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి పాటనై ఆటనై జీవిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి పాట పాడలేదని, కళాకారుల జీవనస్థితిగతుల గురించి మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేతలు అనుమోజు వెంకటేష్ నకరికంటి కిరణ్, వివిధ ప్రజా సంఘాల నేతలు కవులు రచయితలు గజవెల్లి ప్రతాప్, పందిరి సైదులు, నకరికంటి చిరంజీవి, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి, గ్యార యాకయ్య, సందమల్ల నరేష్, మట్టెడ కవిత, వరంగల్ రవి, పుష్ప, నర్మదా, శారద, శ్రీనివాస్ యాదవ్, పెన్నింటి దాసు, బాలు, సలీం, పుష్పలత, హైమద్, చిట్టిబాబు, సంపత్, పాట మహేష్, రాజశ్రీ, మెదక్ సత్తన్న,గోనెల సమ్మయ్య, ఎర్రవల్లి శ్రీనివాస్, ప్రసాద్, ఖమ్మం ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మా నగర్ ఫేస్ 2లోని బిల్డింగ్‌లోని నాలుగో అంతస్తులో అగ్నిప్రమాదం, అగ్నికి అహుతియిన దుస్తులు










**కుత్బుల్లాపూర్ - జనవరి 11:(నవభూమి ప్రతినిధి)** పద్మా నగర్ ఫేస్ 2 రింగ్ రోడ్డు సమీపంలో బిల్డింగ్ నాలుగో అంతస్తులో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగిందిసమాచారం అందుకొని వెంటనే స్పందించి ఒక్క ఫైరింజన్ సహాయం తో మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది. 4 వ అంతస్తులో పాత బట్టలు, చెప్పులు, చెత్త చెదారం నిండి ఉండి ఈ రోజు అగ్నికి ఆహుతి అయ్యాయి సకాలంలో మంటలు ఆర్పడంతో ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్కల జనాలు ఈ ప్రమాదం లో ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదుఅగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది

# సీఎం రేవంత్ రెడ్డి పై మరోసారి అభిమానం చాటుకున్న ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్






**ఖైరతాబాద్ 11 జనవరి ( నవభూమి ప్రతినిధి ):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరోసారి తన అభిమానం చాటుకున్నారు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్. గత సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం పూరీలో "హ్యాపీ బర్త్డే సీఎం రేవంత్ రెడ్డి అన్నా" అంటూ సైకత శిల్పాన్ని చేయించారు. తాజాగా ఆయన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తయారు చేయించిన పతంగులపై సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను ముద్రించి పిల్లలకు పంపిణీ చేశారు. ఈ రకంగా మెట్టు సాయికుమార్, సీఎం రేవంత్ రెడ్డి పట్ల ఉన్న తన ప్రగాఢ విశ్వాసాన్ని నిరూపించుకునే ప్రతి సందర్భాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. యువ నాయకుడిగా గాంధీభవన్లో అందరి తలలో నాలుకలా ఉండే మెట్టు సాయికుమార్ రేవంత్ రెడ్డికి అత్యంత ఆత్మీయంగా మారిపోయారు. సీఎం పట్ల ఆయన కృతజ్ఞత భావం వంద శాతం స్వచ్ఛమైనది అనే మాట వాస్తవము. ఈ సందర్భంగా ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరంగా పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాష్ట్ర రాజకీయాలను శాసిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలకు ఆయన ముందస్తు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళాభ్యుదయానికి కృషి చేస్తున్న సుధారాణి

## ■ జాతీయ ఉత్తమ యువజన అవార్డు గ్రహీత డాక్టర్. కే. సుధారాణి



**ఖైరతాబాద్, జనవరి 11 (నవభూమి ప్రతినిధి)-** ఆమె జీవితం అంతా నీలిమయమైనప్పటికీ, "సమాజంలో కొందరు దుర్మార్గుల జీవితాలను చక్కదిద్దాలని సుధారాణి నిశ్చయించుకుంది. ఒకానొక సమయంలో ఆమె తన జీవితాన్ని అంతం చేసే స్థాయికి వెళ్ళింది, కానీ ఆమె ఆత్మగౌరవం జాలిగా మారింది. స్వావలంబన లేని మహిళలపై ఆమె తనదైన రీతిలో తనదైన రీతిలో కృషి చేయడం ప్రారంభించి, స్వయం ప్రతిపత్తిని సాధించడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచింది మరికొందరు అనేకమంది జీవితాలలో ఆశను నింపారు, ఆమె 'చేయుత' అనే పేరుతో ఒక సామాజిక సేవా సంస్థను స్థాపించింది ఆమె సంపాదనలో కొంత భాగాన్ని పంచుకోవడం ద్వారా మహిళలను రక్షించింది, ఇతర మహిళలు ఆ కష్టాలను అనుభవించకూడదు ఆమె మరెవరో కాదు కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టరేట్ స్థాయికి చేరిన అనాథలు మహిళల జీవితాల్లో ఆమె వెలుగు నింపింది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. "ఈరోజు సమాజంలో ఎంతో మంది అభాగ్యులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. వారికి చేయూత అందించి సామాజిక స్పృహ కల్పించడమే నా ధ్యేయం. వారిని స్వావలంబనగా తీర్చిదిద్దేందుకు నా ప్రతి నాడిని శ్రమిస్తున్నాను. ఆర్థికంగా ఈ ఒక్కటే వారికి అనేక రంగాలలో పురోగమిస్తుంది అని నేను నిజాయితీగా విశ్వసిస్తున్నాను 8) అల్పమైన విషయాలకు కలత చెందవద్దని బలమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం ధైర్యంగా ముందుకు సాగాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఈ విషయంలో, ఈ విపత్తును నిర్మూలించడానికి మార్గాలు మార్గాలను కనుగొనవలసిందిగా నేను శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను కొన్నిచోట్లబాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లల్లో ఇలాంటి కష్టాలు తప్పడం లేదు తల్లిదండ్రుల ద్వారా పిల్లలను పెంచడం, బిజీ జీవితాలు మొదలైనవి పిల్లలను ఒంటరిగా సామాజికంగా అసంబద్ధం చేస్తున్నాయి. కొత్త చైతన్యవంతమైన సమాజాన్ని సృష్టించగల అతని/ఆమె మనస్సులో ఒక లక్ష్యం సంకల్పాన్ని ఏర్పరచుకోవడానికి తల్లి తప్పనిసరిగా పిల్లల గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేను నమ్ముతున్నాను. మహిళలు, పిల్లలు చురుకుగా పాల్గొన్నప్పుడే మన దేశం మరింత బలపడుతుంది. తమ సొంతం ఏదైనా ఇతరులతో పంచుకోవాలని కోరుకునే వారి సంఖ్య చాలా అరుదు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న వారిలో సుధారాణి ఒకరు. పేదలు, అనాథలు, మానసిక వికలాంగులకు ఆమె అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం 1500 మంది నిరుపేదలు, అనాథ పిల్లలను పాఠశాలలకు పంపుతున్నారు. విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన నిరుపేద విద్యార్థినిని సుధ్రాణి తన సొంత డబ్బులతో నర్సింగ్ కోర్సులో చేర్పించింది. తన వార్షిక కార్యక్రమాల్లో భాగంగా గతేడాది రెండీ స్కూల్ పిల్లలకు వేలాది నోట్ పుస్తకాలను పంపిణీ చేసింది. సికింద్రాబాద్‌లోని మహేంద్రనగర్‌లోని 200 మంది బీసీ హొటల్ విద్యార్థులకు కూడా ఆమె ఇలాగే చేసింది. ఆమెకొత్తపేటలోని అరవింద్ ఐటీఐ కళాశాలలో ఐదుగురు పేద విద్యార్థుల చదువు ఖర్చులను స్పాన్సర్ చేసింది. ఖండేరావు సుధారాణి 2003లో హైదరాబాద్‌లో చేయూత మహిళా మండలి (సీఎంఎం)ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆమె కరీంనగర్, రంగారెడ్డి, వారంగి, మెదక్ జిల్లాల్లో నిరుపేదలు, అనాథలు, మానసిక వికలాంగుల కోసం అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పేద పిల్లలను చదివించి వారిని క్రమశిక్షణతో పెంచేందుకు ఆమె చాలా కష్టపడుతున్నారు. ఇప్పటి వరకు 3000 మందికి పైగా విద్యార్థులకు నా స్వంత డబ్బుతో విద్యను అందించినట్లు ఆమె తెలిపారు. వారిలో కొందరు ఇప్పుడు మంచి ఉద్యోగాల్లో ఉన్నారు. మానసిక వికలాంగులైన అనాథలకు కౌన్సెలింగ్ మందుల కోసం నెలకు రూ. 10000/- ఖర్చు చేస్తున్నారు. వారి కాళ్లపై వారు నిలబడేలా వివిధ నైపుణ్యాల్లో శిక్షణ కూడా ఏర్పాటు చేశారు. అనాథలు పేదలు అయిన యాభై మంది పాఠశాల డ్రాప్ అవుట్‌లను మళ్లీ పాఠశాలలకు పంపారని సంస్కర్త చెప్పారు. విద్యతో పాటు అనాథలకు వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కౌన్సెలింగ్ తదితరాలు నేర్పించారు. మురికివాడల పిల్లలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ ఎంపీ, సినీ నటి జయసుధ ద్వారా. సుధారాణికి అవార్డులు ఒకప్పుడు ఆకలి చావులు, మానసిక వేదనతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న బలహీన మనస్తత్వం కలిగిన ఓ మహిళ ఒక్కసారిగా ధైర్యంగా మారి ఇప్పుడు వందలాది మంది నిరుపేదలకు, అనాథలకు 'చేయు' అందిస్తోంది. ఆమె సహాయం చేసే స్వభావం ఆమెకు అనేక అవార్డులను గెలుచుకుంది. ఆమె సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఆమె తన సామాజిక సేవ కోసం 2007-2008లో కేంద్రం యొక్క ఉత్తమ జాతీయ యువజన అవార్డును గెలుచుకుంది, ఆమె అదే సంవత్సరంలో జపాన్‌కు వెళ్లింది. ఆమె మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య చేతుల మీదుగా 'దశాబ్దాల మహిళా అవార్డు (సేవా ప్రాంతం) అందుకున్నారు. ఈ సంవత్సరం విశాఖపట్నంలో సుధారాణిని అర్పిత సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సంస్థ ఘనంగా సత్కరించింది.










# బోడుప్పల్ లోటస్ ల్యాబ్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హైదరాబాద్, జనవరి 11, నవభూమి ప్రతినిధి-** బోడుప్పల్ లోటస్ ల్యాబ్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం అంతా కోలాహలాలు ముందస్తుగా సంక్రాంతి వేడుకలు జరిగాయి పాఠశాల చైర్మన్ డాక్టర్ లయన్ విద్యారత్న కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఆయన తన సందేశంలో విద్యార్థుల ఆరోగ్యం విజయం సాంస్కృతిక విలువలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వారి ప్రతిభను వెలుగులోనికి తీసుకురావడమే పాఠశాల లక్ష్యం అని చెప్పారు. భోగి వేడుకలలో భాగంగా చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడం జరిగింది ఈ ఆనవాయితీ పిల్లలకు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలిగిస్తుందని పెద్దలు విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి పాల్గొని తన చేతుల మీదుగా చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించడము జరిగింది. అలాగే విద్యార్థులకు తల్లిదండ్రులకు రంగుల పోటీలు నిర్వహించడము జరిగింది. ఈ రంగవల్లులలో ప్రథమ బహుమతి యశ్వంత్ %+%-7 మదర్, ద్వితీయ బహుమతి మీనాక్షీజి %+%-6 మదర్ తృతీయ బహుమతి శర్వ %+%-1 మదర్ లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే విద్యార్థులు కూడా పాఠశాల ప్రాంగణంలో అందమైన రంగవల్లు లు వేయడం జరిగింది. విద్యార్థులకు కూడా ప్రథా మాద్రి బహుమతులను గోపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి యొక్క గొప్పతనాన్ని వివరించి నృత్యాలు నాటకాలతో అలరించారు. విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులతో వచ్చి పాఠశాల ప్రాంగణమంతా అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నాగలక్ష్మి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వేడుకలను మరింత శోభాయ మానం చేశారు. బోడుప్పల్ లోటస్ ల్యాబ్ పబ్లిక్ పాఠశాలలో ప్రతి విద్యార్థికి విద్యతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలు సమాజ పోకడలను విలువలను నేర్పించడం పాఠశాల యొక్క లక్ష్యం














# వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్‌లో ఘనంగా భోగి, సంక్రాంతి సంబురాలు

**కుత్బుల్లాపూర్- జనవ,రి11:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని, వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్ లో ముందస్తుగా, భోగి ,సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు రకరకాల రంగుల ముగ్గులను వేసి ,గొబ్బెమ్మలను పెట్టి పండగ వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస్ గౌడ్, కరెస్పాండెంట్ యం సునీతవైస్ప్రిన్సిపాల్స. లత, ఉపాధ్యాయులు , భోగి పళ్ళతో చిన్నారులను ఆశీర్వదించారు. తదనంతరం హరిదాసు వేషధారణలతో వివిధ ఆట పాటలతో తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో పతంగులు, ఎగురవేసి ఆనందంగా గడిపారు. విద్యార్థులు ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను కైవాసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు














# భవిష్యత్ తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పాలి

## లార్డ్స్ హై స్కూల్ చైర్మన్ సిద్దాల బీరప్ప

## లార్డ్స్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు








**ఇబ్రహీంపట్నం, జనవరి 11 (నవభూమి ప్రతినిధి):** భవష్యత్ తరాలకు మన సాంప్రదాయాలు, కట్టుబాట్లు, పండుగలు గుర్తుఉండేలా చాటిచెప్పాలని లార్డ్స్ హై స్కూల్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రంలోని లార్డ్స్ హై స్కూల్ లో సంక్రాంతి పండుగ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాల కలయికే సంక్రాంతి పండుగ అన్నారు. సంక్రాంతి శుభవేళ తెలుగు సంస్కృతి వివిధ రూపాలలో ప్రత్యక్షమవుతుందని, సజీవ చైతన్యంతో, మనోహరంగా తొనికిసలాడుతుందని తెలిపారు. పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. అందుకోసం ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముందుగా విద్యార్థుల తల్లులకు నిర్వహించిన ముగ్గుల పోటీలతో పాఠశాల ప్రాంగణమంతా రంగవల్లులతో రంగులమయమైంది. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత,డీన్ సతీష్, ఇంచార్జి వెంగల్ రెడ్డి, ప్రిన్సిపల్ మోహన్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళాభివృద్దే రాష్ట్ర అభివృద్ధి

**చింతకాని, నవభూమి, జనవరి 11:** మహిళాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి అని అనంతసాగర్ మాజీ సర్పంచ్ నూతలపాటి మంగతాయారు అన్నారు. శనివారం గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కుటుంబ అభివృద్ధి ఆ కుటుంబానికి చెందిన మహిళ పనే ఆధారపడి ఉంటుందని, కుటుంబం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లు అని పునరుద్ఘాటించారు. సమాజంలో మహిళలు గౌరవించబడాలని అప్పుడే మహిళలకు సముచిత స్థానం కల్పించబడు తుందని తెలియజేశారు. ప్రజా పాలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. రాష్ట్రంలో ఉచిత బస్సు అవకాశం మహిళలకు కల్పించడం శుభ పరిణామం తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల సైతం తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన మహిళలకు మొదటి బహుమతి 5016, రూపాయలు రెండో బహుమతి 3016, రూపాయలు మూడో బహుమతి1016 రూపాయలు అందజేశారు. తన తాత నూతలపాటి నందమయ్య జ్ఞాపకార్థం నూతలపాటి రమ్య దంపతులు విజేతలకు నగదును అందించినందుకు చత్రపతి శివాజీ యూత్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతలపాటి వెంకటేశ్వర్లు, చల్లా అచ్చయ్య, సారిక వెంకటేశ్వర్లు అనంతసాగర్ స్కూల్ హెచ్ఎం, , ప్రజలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్బంగా, ప్రత్యేక కథనం

- నూతన యువజన పాలసీ విధానాన్ని ప్రవేశ పెట్టాలి
- జాతీయ ఉత్తమ యువజన అవార్డు గ్రహీత డాక్టర్. సుధారాణి





**ఖైరతాబాద్ జనవరి 11 (నవభూమి ప్రతినిధి )-** యువత మేలుకో దేశాన్ని ఏలుకో నాయకులు ప్రజల్లో నుండి రావాలి సోదర సోదరీమణులారా! యువత తమ శక్తిని గుర్తించాలంటే యువత ముందుగా సంఘటితమై తమ లక్ష్యాలను సాధించినప్పుడే యువజన అభివృద్ధి జరుగుతుందని యువత నిర్వీర్యమైతే ఆ దేశ అభివృద్ధి కుంటు పడుతుందని" ఇటువంటి ఉత్తేజ భరితమైన సందేశాలతో స్వామి వివేకానంద యువతకు దశ దిశ నిర్దేశం చేశారని జాతీయ ఉత్తమ యువజన అవార్డు గ్రహీత డా. కె సుధారాణి ఆకాంక్షను వెలిబుచ్చారు. జనవరి 12 స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ యువ నాయకుడు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మాతృ సంస్థలైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, భారత ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖ, రాష్ట్ర క్రీడా యువజన అభివృద్ధి శాఖల అధికారులకు జాతీయ ఉత్తమ యోజన అవార్డీలకు యువ కళాకారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కరీంనగర్లో నెహ్రూ యువ కేంద్ర జాతీయ సేవా పనిచేస్తున్నప్పుడు స్ఫూర్తివంతమైన వివేకానంద స్వామి సందేశాలు నన్ను కదిలించాయని, సమాజానికి నా వంతు సహాయంగా ఏదైనా చేయాలని అప్పుడే నిర్ణయించుకుని నా లక్ష్యాలను సాధించుకోవడానికి సేవా రంగాన్ని, వృత్తి కోసం జర్నలిజాన్ని ఎంచుకొని పనిచేస్తున్న నాకు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అధికారుల ప్రోత్సాహము నన్ను వెనక్కు తిరిగి చూసుకోనివ్వలేదన్నారు. ప్రజలు యువజనులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యూత్ ఎక్స్చేంజి యువజన సంఘాల, పొదుపు సంఘాల ఏర్పాటు, మద్యపాన నిషేధం, పర్యావరణము, బాల్య వివాహాలు, ఎయిడ్స్, పల్స్ పోలియో, ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను భాగస్వామ్యం చేసుకుంటూ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ యువజన అభివృద్ధి శాఖ అధికారులు సహాయంతో చేస్తూ దాదాపు 15 రాష్ట్రాలకు హైదరాబాద్ కరీంనగర్ నుండి యువజన శిక్షణ శిబిరాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తనకు 2007 స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉత్తమ జాతీయ యువజన అవార్డు లభించడం తరువాత జపాన్ లో 20 రోజులు పాటు జరిగిన యువజన శిక్షణ శిబిరానికి హాజరు కావడం, ఇలా వందల అవార్డులు తీసుకుంటూ నాలుగు జాతీయ అవార్డులు కూడా వివరించడంతో అదే స్ఫూర్తితో నేను చేయూత వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వికలాంగులకు విధి వంచితులకు ఆర్థిక సహాయం చేస్తూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అయినప్పటికీ సామాజిక సేవా కార్యకర్తగా సేవలందిస్తున్నట్లు వివరించారు. గడచిన పది సంవత్సరాల క్రితం యువజన కార్యక్రమాలు ఉన్నట్లుగా కాకుండా ప్రస్తుతం తగ్గిపోవడం చాలా విచారకరం. యువకుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి వారిలో స్ఫూర్తిని పెంచడానికి స్వామి వివేకానంద పేరుతో ఆయన వర్ధంతి సందర్భంగా జనవరి 12 నుండి 18 వరకు యువజన వారోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేవారు. ఆ ఉత్సవాలను తూతూ మంత్రంగా నిర్వహించడం యువతను ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోని యువతను నిరాశ పరుస్తుంది. ఇంకా ముఖ్యంగా చెప్పాలంటే జాతీయ ఉత్తమ యువజన అవార్డిలు స్వామి వివేకానంద స్ఫూర్తితో అవార్డులు పొందిన వారు మన రాష్ట్రంలో 30 మంది ఉన్నారు. ఇతర రాష్ట్రాలలో కేరళ అస్సాం ఢిల్లీ రాజస్థాన్ కర్ణాటక మహారాష్ట్ర లలోని జాతీయ యువజన అవార్డిలను రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రాష్ట్రస్థాయిలో వారి సేవలను ఉపయోగించుకుంటు ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా మన రాష్ట్రంలోనూ అవార్డిలను ప్రోత్సహించే విధంగా వారి సేవలను వినియోగించుకోవాలని తద్వారా అవార్డిలకు తగిన గౌరవం లభిస్తుందని నూతన యువజన పాలసీ విధానాన్ని ప్రవేశపెడుతూ యువజన కార్యక్రమాలను తద్వారా ఆ ప్రాంత అభివృద్ధి జరిగేలా యువజన శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కార్యక్రమాలను చేపడుతూ అవార్డిల సేవలను ఉపయోగించుకుంటూ తిరిగి పూర్వ వైభవం తేవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు.

# హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ డా. వి. బాలకిష్టారెడ్డి
- యూనివర్సిటీ హాస్టల్స్‌పై ఆకస్మిక తనిఖీలు జెఎన్‌టియుహెచ్ ఉన్నతాధికారులు
- విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు

**కూకట్‌పల్లి, జనవరి 11, (నవభూమి ప్రతినిధి) :** హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. వి. బాలకిష్టారెడ్డి అన్నారు. శనివారం జేఎన్టీయూ హెచ్ హాస్టల్స్ లో ఆయనతో పాటు రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి యూనివర్సిటీ హాస్టల్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం మంజీర, కిన్నెర, కృష్ణ, గౌతమి బాయ్స్ హాస్టల్స్ ను సందర్శించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సందేశాన్ని విద్యార్థులకు ఇచ్చారు. గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్ కోసం వినియోగించాలని విద్యార్థుల విజ్ఞప్తి చేశారు. గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్‌గా వినియోగించుకోవడానికి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు యూనివర్సిటీతో సంబంధిత ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటికి తక్షణ పరిష్కారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వైస్ ఛాన్సలర్ తెలిపారు.





# జిల్లా కోర్టు న్యాయవాదులకు సర్టిఫికెట్లు అందించిన తెలంగాణ హైకోర్టు జడ్జిలు

## ట్రైని మిడియేటర్స్‌గా అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా





**కొత్తగూడెం జనవరి 11 నవభూమి ప్రతినిధి:** భారత సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మిడియేషన్ ఆర్బిటేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని తెలంగాణ జూడిషియల్ అకాడమీ లో జరిగిన ఐదు రోజుల ట్రైనింగ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు నుండి ప్రాతినిధ్యం వహించి మిడియేషన్ లో శిక్షణ పొందిన న్యాయవాదులు అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా, లకు ట్రైనింగ్ అనంతరం జూడిషియల్ అకాడమీ లో జరిగిన కార్యక్రమంలో ట్రైని మిడియేటర్స్ గా సర్టిఫికెట్లు అందించిన తెలంగాణ జూడిషియల్ అకాడమీ ప్రసిడెంట్, హై కోర్టు జస్టిస్ పి.సామ్ కొశి, తెలంగాణ మిడియేషన్ ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు హైకోర్టు జస్టిస్ కే.లక్ష్మణ్ , తెలంగాణ మిడియేషన్ ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు హైకోర్టు జస్టిస్ జే. శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఇరువురు న్యాయవాలకు అభినందనలు తెలియజేశారు.

# చారిత్రాత్మకమైన తెలంగాణ హైకోర్టు తీర్పుతో 67 ఏళ్ల భూ వివాదానికి తెర



(1వపేజీ తరువాయి)భంగం కలిగించడమే కోర్టు వ్యాఖ్యానించింది. ప్రభుత్వ భూ ములపై ఏ అనధికార హక్కులు ప్రైవేట్ వ్యక్తులకు చట్టబద్ధం కావు అని కోర్టు పునరుద్ఘాటించింది. ఈ తీర్పు ప్రజా హక్కులను బలపరచడంలోనూ, ప్రభుత్వ యాజమా న్యానికి చట్టబద్ధతను కల్పించడం లోనూ కీలకమైనదిగా పేర్కొనవచ్చు.

**సమగ్ర తీర్పు విశ్లేషణ, న్యాయపరమైన స్పష్టత:**

న్యాయస్థానం చివరి తీర్పులో సీఎస్ 7 భూములపై ప్రభుత్వం హక్కును బలపరిచింది. ఇందులో చట్టబద్ధత, ప్రజా ప్రయోజనాలు స్పష్టంగా ప్రతిబింబించాయి. ప్రభుత్వ భూములపై తప్పుడు దావాలు అనవసరం అని పేర్కొన్నది. భూములపై తప్పుడు హక్కు దావాలు న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేస్తాయని కోర్టు తీర్పులో పేర్కొన్నది. తప్పు వాదనలకు తగిన శిక్షలు అవసరమని కోర్టు సూచించింది. భూములపై తప్పుడు డాక్యుమెంట్లతో వేసిన వాదనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ప్రభుత్వ భూములపై తప్పుడు హక్కు వాదనలు చేయడం చట్ట విరుద్ధమన్నది. సమాజంలో భూముల వివాదాలపై స్పష్టత ఇవ్వడం, న్యాయ ప్రక్రియను గౌరవించడం అందరి బాధ్యత. తప్పుడు డీడ్లు ఆధారంగా హక్కులు చూపించడం భవిష్యత్తులో న్యాయస్థానాల ముందు సహించబడదు అంటూ కోర్టు అనేక రకాలుగా అభిప్రాయపడింది.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..

# జరభద్రం!

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి
- ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 11:** సంక్రాంతి పండుగకు సెలవులు రావడంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు:**

- దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లకు వెళ్లినవారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.
- మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది.
- సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.
- విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లలో పెట్టడం చేయరాదు.
- ద్విచక్ర వాహనాలు, కార్లను రోడ్లపై పెట్టకుండా ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి.
- బీరువా తాళాలనుఇంట్లో వదిలేయకుండా తమతోపాటే తీసుకెళ్లాలి
- ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
- గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.
- పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.
- టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.
- మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్లు, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి. నేరస్తులు వాటిని కూడా గమనించి దొంగతనాలకు పాల్పడుతారన్న విషయాన్ని గమనించండి.
- విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
- ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
- ఇంట్లో బం నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.
- బ్యాగుల్లో బం నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.
- ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.
- మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను తరుచూ ఆన్ లైన్ ద్వారా చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు కనిపించేలా ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకొని డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలి.
- హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివిలు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. ఇవి ఇంటిపై నిఘా ఉంచడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి
- ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది.
- సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది
- ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది.
- సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీస్ స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.
- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి.
- నమ్మకమైన సెక్యూరిటీ డను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.
- కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.
- రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి.
- ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.
- సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదు.
- కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి.

ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలు



**భద్రాచలం జనవరి 11 నవభూమి ప్రతినిధి:** పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత విద్యార్థినీ విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి రంగవల్లి పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పండ్లు పోసి గాలి పతంగిలు ఎగిరేసి ఉత్సాహ వాతావరణంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఘడియలను మకర సంక్రాంతిగా పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నుముక్కగా నిలిచే రైతుల పండగగా గౌరవించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడాలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు